క్లుప్తంగా

ఫ్యాన్ గుర్తుకు ఓటేస్తే ఇంటికే సంక్షేమం



కొత్తవీరాపురం ప్రచారంలో నాయకులు

ఏర్పేడు: సంక్షేమ పథకాలు ఇంటి ముంగిటకే రావాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, పార్టీ మండల నాయకులు అన్నారు. ఆదివారం మండలంలోని కొత్తవీరాపురం, వడ్డిమిట్ట, అరుంధతీవాడ, ఎస్సీ కాలనీలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగనన్న సచివాలయ, వలంటీర్ వ్యవస్థలతో ప్రజల వద్దకే పాలనను తీసుకువచ్చారని చెప్పారు. ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డిని, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, సింగిల్‌విండో అధ్యక్షుడు జనార్దన్‌యాదవ్, నాయకులు ప్రభు, గాండ్ల మురగయ్య, గాండ్ల సురేష్, రాంబత్తెయ్య, మునిరత్నం నాయుడు, కుమార్‌రెడ్డి, చెంగల్ రాయులు, శేఖర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం పనితీరుపై శిక్షణ



ఎన్నికల సిబ్బందికి ఈవీఎంలపై శిక్షణ ఇస్తున్న చంద్రగిరి అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి నిశాంత్‌రెడ్డి

తిరుపతి సిటీ: పద్మావతి మహిళా వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం ఈవీఎం కమిషనింగ్‌పై చంద్రగిరి అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్లకు, సెక్టర్ అధికారులకు, బీఎల్‌ఓలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా చంద్రగిరి అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి నిశాంత్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి అసెంబ్లీ పరిధిలో ఎన్నికల విధులు కేటాయించిన అధికారులకు, బీఎల్‌ఓలకు ఈవీఎం కమిషనింగ్‌పై నాలుగో విడత శిక్షణ ఇచ్చామన్నారు. పోలింగ్ రోజున చేపట్టాల్సిన విధులు తదితర అంశాలపై అవగాహన కల్పించామని తెలిపారు. ఈ శిక్షణలో 150 మంది సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులను ఆదరించండి



మాట్లాడుతున్న విముక్తి సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రజని

తిరుపతి కల్చరల్: అక్రమ రవాణాకు గురైన బాధితులు, సెక్స్ వర్కర్స్ సమస్యలపై రాజకీయ పార్టీలు స్పందించి, వారి సమస్యలు పరిష్కరించి, ఆదరించాలని విముక్తి సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రజని విజ్ఞప్తి చేశారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం లెక్కల ప్రకారం 2022 నాటికి దేశంలో సుమారు 1.40 లక్షల మంది వ్యభిచార వృత్తిలో ఉన్నారని పేర్కొన్నారు. జీవనోపాధి లేకపోవడం, కుటుంబ ఆర్థిక పరిస్థితులు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పేరిట మోసపోతూ ఈ వృత్తిలోకి వెళ్లి దీనావస్థలో ఉన్నారన్నారు. అక్రమ రవాణా బాధిత మహిళలకు, సెక్స్ వర్కర్స్‌కు పునరావాసం కల్పించడంలో, వారికి నష్టపరిహారం అందించి, జన జీవనస్రవంతిలో చేర్చే దిశగా ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో హెల్ప్ కమ్యూనికేషన్ ప్రతినిధి రామ్మోహన్, విముక్తి రాష్ట్ర ఉప కార్యదర్శి శాంతి, రాష్ట్ర నాయకురాలు లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

మేలో తిరుమలలో విశేష ఉత్సవాలు

తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో మే నెలలో జరిగే ఉత్సవాలను టీటీడీ ప్రజా సంబంధాల విభాగం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. మే 3న శ్రీ భాష్యకారుల ఉత్సవాల ప్రారంభం, 4న సర్వ ఏకాదశి, 10న అక్షయ తృతీయ, 12న శ్రీభాష్యకారుల శాత్తుమొర, శ్రీరామానుజ జయంతి, శ్రీశంకర జయంతి నిర్వహిస్తారు. 17 నుంచి 19వ తేదీ వరకు శ్రీ పద్మావతి పరిణయోత్సవాలు, 22న నృసింహ జయంతి, తరిగొండ వెంగమాంబ జయంతి, 23న శ్రీ అన్నమాచార్య జయంతి, కూర్మ జయంతి వేడుకలు జరుగుతాయి.

నేడు రాజేష్ ప్రచారం

పిచ్చాటూరు: మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని పార్టీ మండల అధ్యక్షుడు కేవీ చలపతిరాజు తెలిపారు. ఉదయం 8.30 గంటలకు మండలంలోని కీళపూడిలోని శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో పూజల అనంతరం రాజేష్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. అనంతరం కీళపూడి, నీరువాయి, వేలూరు, వెంగళత్తూరు పంచాయతీల్లో ఇంటింటి ప్రచారంలో పాల్గొంటారని తెలిపారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఇంటింటా నవరత్నాల కాంతులు

- అభివృద్ధి, సంక్షేమం జగనన్నతోనే సాధ్యం
- సత్యవేడు అభ్యర్థి నూకతోటి రాజేష్



సత్రం గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న నూకతోటి రాజేష్, నాయకులు

సత్యవేడు: నవరత్నాల పథకాలు పేదల ఆర్థికాభ్యున్నతికి దోహదం చేసిందని, అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని వైఎస్సార్ సీపీ సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సత్రం, పెద్ద ఈటిపాకం దళితవాడ, పెద్ద ఈటిపాకం, రాచపాళెం, చిన్న ఈటిపాకం, గిరిజనకాలనీ, పాలగుంట, కొత్తమారికుప్పం, కాళమనాయుడుపేట, నీళ్లతొట్టి కండ్రిగ, గాంధీపురం, సరసరాజు అగ్రహారంలో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో రాజేష్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు తిలంకం దిద్ది హారతులు పట్టారు. పలు గ్రామాల్లో పూల వర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. అవ్వాతాతలు ఆశీర్వదిస్తూ వారి పూర్తి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్ద ఈటిపాకం దళితవాడలో ఆయన మాట్లాడుతూ వివిధ సంక్షేమ పథకాల అమలు ద్వారా పేదల తలరాత మార్చిన ఘనత ముఖ్యమంతి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. గడచిన ఐదేళ్లలో రాష్ట్రంలో స్వర్ణయుగంలా పాలన సాగిందని వివరించారు. ప్రధానంగా మహిళల పేరిట పథకాలు అందించి సీఎం జగన్ మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి అయ్యారన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా డాక్టర్ గురుమూర్తిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

మేనిఫెస్టోపై సర్వత్రా హర్షం

పాలగుంట సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి రాజేష్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన మ్యానిఫెస్టోపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గతంలో ఇచ్చిన మేనిఫెస్టోలో 99 శాతం హామీలను సీఎం నెరవేర్చారని అన్నారు. నవరత్నాలతో పేదల జీవితాల్లో మార్పు వచ్చిందని తెలిపారు.అమ్మఒడి పెంపు, రైతు భరోసా పెంపుతో పాటు అన్ని పథకాలు కొనసాగిస్తున్నట్లు చేసిన ప్రకటనతో ప్రజల్లో నమ్మకం పెరిగిందన్నారు. అంగన్‌వాడీ, ఆశావర్కర్లు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ నవరత్నాలు వర్తిస్తాయన్నారు. ప్రతి పక్షకూటమి ఎన్ని పథకాలు ప్రకటించినా ప్రజలు విశ్వసించడం లేదని, చంద్రబాబు సూపర్ సిక్స్ అంటూ ఎన్ని పథకాలను ప్రవేశపెట్టినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. సంక్షేమ పథకాలు వల్ల ఆంధ్రప్రదేశ్ మరో శ్రీలంక అవుతోందని గగ్గోలు పెట్టిన చంద్రబాబు ఇప్పుడు లెక్కలేనన్ని అమలుకు వీలుగాని హామీను ఇస్తున్నారని ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విడుదల చేసిన మేనిఫెస్టో బడుగు, బలహీన వర్గాల జీవితాలను మార్చేలా ఉందన్నారు. ఈమేనిఫెస్టోపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యురాలు పి. విజయలక్ష్మి, సింగిల్ విండో అధ్యక్షుడు కేవీ నిరంజన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కె. చంద్రశేఖర్ రెడ్డి, సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏపీఎం బాలాజీ రెడ్డి, సురుటుపల్లి ఆలయ మాజీ చైర్మన్ బుజ్జిరెడ్డి, భానుప్రకాష్ రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ బి.సోమశేఖర్.బూత్ కనీనర్ పి.చంద్రబాబు, సర్పంచులు రూబెన్, గోవిందస్వామి, శేఖర్, శ్రీరాములు రెడ్డి, టి.జయ, ఎంపీటీసీ సభ్యులు సెల్వి, రమణ, పి.మోహన్ రెడ్డి, శరవణన్, శ్యాం ప్రసాద్ రెడ్డి, పార్టీ నియోజకవర్గ యూత్ వింగ్ అధ్యక్షుడు ఈ. గోవిందస్వామి, జిల్లా మహిళా అధ్యక్షురాలు బి.మాధవి రెడ్డి, మహిళా సభ్యురాలు మస్తానీ, గురుప్రసాద్, రాబర్ట్, సన్యాసయ్య, రాజశేఖర్, పునీదకుమార్, సోము, సురేష్, కె.బాలకృష్ణ, సుబ్రమణ్యం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



పెద్ద ఈటిపాకం దళిత వాడలో స్వాగతం పలుకుతున్న మహిళలు

జగనన్న మేనిఫెస్టో సూపర్బ్



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మహిళలు

శ్రీకాళహస్తి: సీఎం జగనన్న ప్రభుత్వంలో మహిళాభ్యున్నతికి పెద్దపీట వేశారని, 2024 మేనిఫెస్టోలో కూడా నవరత్నాలను కొనసాగిస్తూ అంతకు మించి వాటిని పెంచడం అభినందనీయమని మహిళలు హర్షం వ్యక్తం చేశారు. జగనన్నకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆదివారం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జై జగన్ అంటూ నినాదాలు చేశారు. 6వ వార్డులో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి మాట్లాడుతూ నవరత్నాల్లో ఇల్లు కూడా మహిళల పేరుపైనే ఇస్తున్నారని, అమ్మ ఒడి, ఇతర పలు పథకాల లబ్ధి కూడా మహిళల ఖాతాల్లో నేరుగా జమ అవుతోందని తెలిపారు. మహిళలకు జగనన్న ఇచ్చినంత ప్రాధాన్యత మరెవరూ ఇవ్వలేదన్నారు.

నీరసించిన బాలకృష్ణ సాకార యాత్ర

– సభలో ప్రసంగిస్తుండగానే వెనుదిరిగిన జనం



బాలకృష్ణ ప్రసంగిస్తుండగానే ఖాళీగా ప్రధాన సెంటర్

రేణిగుంట: స్వర్ణాంధ్ర సాకార యాత్రలో భాగంగా ఆదివారం రాత్రి రేణిగుంటలో జరిగిన సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ సభ నీరసించింది. సాయంత్రం నాలుగు గంటలకే రేణిగుంటలో బహిరంగసభ జరుగుతుందని టీడీపీ నాయకులు జనసమీకరణ చేశారు. నాలుగు గంటల నుంచే జనం నిరీక్షించారు. దాదాపు 5.30గంటల పాటు ప్రజలు బాలకృష్ణను చూసేందుకు ఎదురుచూసి నీరసించిపోయారు. రాత్రి 9.20గంటలకు రేణిగుంట సభాప్రాంగణానికి చేరుకున్న బాలకృష్ణ ప్రజలనుద్దేశించి మాట్లాడారు. శ్రీకాళహస్తి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాసిచ్చిన స్క్రిప్ట్‌ను చదివారు. చంద్రబాబు తన పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపారన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కూటమికి ఓటేసి అధికారంలోకి తీసుకురాకుంటే ఓటర్లు ప్రజాస్వామ్యాన్ని హత్య చేసినవారవుతారని పేర్కొనడం చర్చనీయాంశమైంది. బాలకృష్ణ మాట్లాడుతుండగానే, మహిళలు, యువకులు అక్కడ నుంచి తిరుగుముఖం పట్టారు. దీంతో ప్రధాన వీధులు జనం లేక బోసిపోయాయి. దీంతో ఆయన ప్రసంగాన్ని ముగించారు. తిరుపతి ఎంపీ అభ్యర్థి వరప్రసాద్‌రావు, బొజ్జల సుధీర్‌రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు, నరసింహయాదవ్, కోలా ఆనంద్, శ్రీధర్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి జీవితం





రక్తదానం చేస్తున్న ఆర్డీఓ రవిశంకర్‌రెడ్డి, ధృవపత్రాలు అందజేస్తున్న కమిషనర్

శ్రీకాళహస్తి: రక్తదానం ఆపదలో ఉన్న ఒకరికి ప్రాణాన్ని కాపాడుతుందని ఆర్డీవో రవిశంకర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని యువతరం సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆర్డీవో రవిశంకర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు శిబిరాన్ని ప్రారంభించారు. వారు కూడా రక్తదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తిరుపతి రుయా ఆస్పత్రిలో రక్తనిధిలో రక్తం తక్కువగా ఉండడంతో అవసరమైన వారు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. పట్టణంలో దాతలు రక్తదానానికి ముందుకు రావడం సంతోషకరమన్నారు. అనంతరం చలివేంద్రం ప్రారంభించారు. కార్యక్రమంలో సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బరిలో అభ్యర్థులు తేలేది నేడే

శ్రీకాళహస్తి:సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం సోమవారం ఉంటుందని ఆర్డీవో రవిశంకర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి అసెంబ్లీ స్థానం నుంచి 27 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా, నాలుగు తిరస్కరణకు గురైనట్లు పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ తరఫున దాఖలైన బియ్యపు మధుసూదన్‌రెడ్డి సతీమణి శ్రీవాణిరెడ్డి, కుమార్తె పవిత్రారెడ్డి, టీడీపీ నుంచి బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి రిషితారెడ్డి, బీఎస్పీ అభ్యర్థి మునీశ్వర్లు నామినేషన్లు తిరస్కరించినట్లు తెలిపారు. సోమవారం సాయంత్రం పోటీలో ఉండే అభ్యర్థుల పేర్లు ప్రకటిస్తామని పేర్కొన్నారు.

జగనన్న కోసం మేము సిద్ధం



ప్రచారంలో వైఎస్సార్ సీపీ నాయకులు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని పల్లమాలలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్నల గోపాల్‌రెడ్డి, సర్పంచ్ రమణమ్మ ఆధ్వర్యంలో జగనన్న కోసం మేము సిద్ధం–మా గ్రామం సిద్ధం కార్యక్రమాన్ని నిర్వహించారు. భారీ సంఖ్యలో నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్ని గ్రామంలో సిద్ధం కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీని మరోసారి ఆదరించి, భారీ మెజారిటీతో ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్, తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దిలగురుమూర్తిని గెలిపించాలని కోరారు. గత టీడీపీ ప్రభుత్వ హాయంలో అవినీతి రాజ్యమేలిందని ఆరోపించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

స్తంభంపై నుంచి పడి తీవ్రగాయాలు

శ్రీకాళహస్తి : మండలం ఇనగలూరులో విద్యుత్ స్తంభంపై నుంచి కిందపడి ఓ వ్యక్తి తీవ్రగాయాలతో ఆస్పత్రి పాలయ్యాడు. స్థానికుల కథనం మేరకు ఇనగలూరులో ఓ వ్యక్తి ఇంట్లో విద్యుత్ మరమ్మతుల కోసం వాంపల్లికి చెందిన ప్రైవేటు ఎలక్ట్రీషియన్ తోపాటుగా వాంపల్లికే చెందిన పైపూరు శివ(28) వెంట వెళ్లాడు. ఈ సమయంలో విద్యుత్ స్తంభం ఎక్కిన శివ పట్టుతప్పి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు చికిత్స నిమిత్తం తిరుపతి స్విమ్స్‌కు తరలించినట్లు సమాచారం.

ముస్లింల వినాశనానికి మతోన్మాద కూటమి కుట్ర

తిరుపతి కల్చరల్: అడుగడుగునా ముస్లింలపై వివక్షత చూపుతూ వారి వినాశనానికి మతోన్మాద బీజేపీ, కూటమి కుయుక్తులతో కుట్రలకు పాల్పడుతున్నారని వైఎస్ఆర్ సీపీ రీజనల్ కో–ఆర్డినేటర్ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రి తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. ముస్లింల రిజర్వేషన్‌ను రద్దు చేస్తామని బీజేపీ నేత అమిత్‌షా నిస్సిగ్గుగా మాట్లాడడం చూస్తే ముస్లింలంటే మతోన్మాద బీజేపీకి ఎంత వివక్షత అర్థమవుతోందన్నారు. కుట్ర, కుతంత్రాల రాజకీయాలు నడిపే బీజేపీతో కుమ్మక్కైన టీడీపీ, జనసేన కూటమి నేతలు సైతం ముస్లింలను అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దగాకోరు రాజకీయాలకు పాల్పడే కూటమికి యావత్ ముస్లింలు గుణపాఠం చెప్పాలన్నారు. ఎన్నికల్లో ముస్లిం మైనారిటీలు వాస్తవాలను గ్రహించి ఐక్యతతో ముందడుగు వేయాలన్నారు. ఐదేళ్ల వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం పాలనలో ముస్లింలను అక్కున చేర్చుకొని ఆదరించిన చరిత్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. 11 సంస్థల్లో రాష్ట్ర స్థాయిలో ముస్లింలకు చైర్మన్ పదవులు కల్పించారని, 1074 మందికి వివిధ నామినేటెడ్ పదవులు ఇచ్చారని తెలిపారు.

టిప్పర్ ఢీకొని కారు ధ్వంసం

ఏర్పేడు: మండలంలోని అంజిమేడు వద్ద ఆదివారం టిప్పర్ ఢీకొన్న ప్రమాదంలో కారు ధ్వంసమైనట్లు సీఐ శ్రీరామశ్రీనివాసులు తెలిపారు. తిరుపతి నుంచి శ్రీకాళహస్తికి వెళుతున్న టిప్పర్ అంజిమేడు వద్ద ఎదురుగా వస్తున్న కారును ఢీకొంది. ఈ ఘటనలో కారు ముందుభాగం ధ్వంసమైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

మధుసూదన్‌రెడ్డి గెలిస్తేనే అభివృద్ధి



7వ వార్డులో ప్రచారం చేస్తున్న బియ్యపు శ్రీవాణిరెడ్డి

శ్రీకాళహస్తి: ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డికి మరోసారి అవకాశం ఇస్తే శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతారని ఆయన సతీమణి శ్రీవాణిరెడ్డి అభ్యర్థించారు. ఆదివారం పట్టణంలోని 7వ వార్డు పరిధి ముత్తరాశిపాళెంలో ఇంటింటి ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అందిన లబ్ధిని వివరించారు. ఆమె మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో 30 ఏళ్లపాటు ఎమ్మెల్యేలు ఉన్నవారు అందుబాటులో లేకుండా అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. గత ఎన్నికల్లో బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యలను పరిష్కరించారని తెలిపారు. శ్రీకాళహస్తిలో కార్యాలయం కూడా ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. కరోనా కష్ట సమయంలో ప్రజలకు అండగా నిలిచి రూ.కోట్ల నిధులతో అనేక సహాయ కార్యక్రమాలు నిర్వహించారని, బొజ్జల కుటుంబం ఆ సమయంలో ప్రాణభయంతో హైదరాబాద్‌కు పారిపోయిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు అందించిన సంక్షేమ ఫలాలతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. సంక్షేమ పాలన ఇలాగే కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్ సీపీని ఆదరించాలని కోరారు. ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి, నాయకులు చందర్‌రాజు, గుమ్మడి బాలకృష్ణయ్య, జయరామయ్య, బొజ్జ ప్రభాకర్, పాలమంగళం రవి, ఆర్కాడు శేఖర్, కొట్టే శరవణ, దావాల గిరి, కంఠా ఉదయ్, సుందరరామిరెడ్డి, గరికపాటి చంద్ర తదితరులు పాల్గొన్నారు.



పెద్దల దీవెన అందుకుంటున్న శ్రీవాణిరెడ్డి

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి..

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి 8వ వార్డులో ఆదివారం సాయంత్రం బియ్యపు శ్రీవాణిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి, అందిన సంక్షేమాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి, నాయకుడు చందర్‌రాజు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు నాగలాపురం గోవర్ధన్, రాజేంద్ర వైఎస్సార్ సీపీలో చేరారు. వారు మాట్లాడుతూ టీడీపీలో నాయకులు, కార్యకర్తలకు విలువ లేదన్నారు. గత ఎన్నికల్లో ఓడిన అనంతరం బొజ్జల సుధీర్ కుటుంబం హైదరాబాద్‌కు వెళ్లి వ్యాపారాలు చేసుకుంటూ నియోజకవర్గంలో కార్యకర్తలను గాలికి వదిలేసిందని, ఇప్పుడు కూడా అదే జరుగనుందని, అందుకే టీడీపీ వీడి వైఎస్సార్ సీపీలో చేరామన్నారు. నాయకులు అమర్ ,నాగమ్మ, ఆరీఫ్, కె.సుబ్రహ్మణ్యం, సురేష్, రంజిత్, మోహన్‌కుమార్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికి చిరునామా జగనన్న పాలన



ప్రచారంలో అంజూరు శ్రీనివాసులు, నాయకులు

శ్రీకాళహస్తి : సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పారదర్శక పాలన అందించారని శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారకశ్రీనివాసులు అన్నారు. ఆదివారం పట్టణంలోని 21, 22వ వార్డుల్లో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను వివరించారు. వైఎస్సార్ సీపీకి ఓటు వేసి మెజారిటీతో గెలిపించాలని కోరారు. నాయకులు బబ్బార్‌బాయి, బాబాజీ, చిర్రి నాగేశ్వరరావు, కొండూరు నరసింహులు, పెరుమాళ్, జిలానీబాషా, మనోహర్, పట్టం రాజా, శరవణకుమార్, శ్రీనివాసులు, శివ యాదవ్, ఫయాజ్, రిజ్వాన్, పులి రామచంద్ర పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ సిపాయి ఆధ్వర్యంలో..

ఎమ్మెల్యే సిపాయి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో రెడ్డిపల్లి పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటాద్రి, దాము, శ్రీను, మూర్తి, మస్తాన్, దేవీప్రసాద్, సురేంద్రయాదవ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే దూదేకుల సంఘం ఆధ్వర్యంలో పట్టణం ప్రచారం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు బాబు, కార్యదర్శి నాగూర్, సుల్తాన్, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలు ప్లస్ అద్భుతం



31వ వార్డు ప్రచారంలో ఇస్త్రీ చేస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి

శ్రీకాళహస్తి: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన మేనిఫెస్టో అద్భుతంగా ఉందని వైఎస్సార్ సీపీ తొట్టంబేడు ఇన్‌చార్జ్ బియ్యపు పవిత్రారెడ్డి అన్నారు. 31వ వార్డులో ఆదివారం ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ఎమ్మెల్యేగా తన తండ్రి బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న గత ఎన్నికల మేనిఫెస్టోను కొనసాగిస్తూనే మరిన్ని అందులో చేర్చారని తెలిపారు. ప్రజాసంకల్ప పాదయాత్రలో ప్రజలు పడుతున్న బాధలను చూసి అధికారంలోకి రాగానే నవరత్నాల పథకాలను ప్రారంభించారన్నారు. అన్నివర్గాల ప్రజలను ఈ పథకాల ద్వారా ఆదుకున్నారన్నారు. నూతన మేనిఫెస్టోలో నవరత్నాలు ప్లస్ అద్భుతంగా ఉన్నాయని, రైతులకు, కాపునేస్తం , చేయూత అన్నింట్లో పెంచడం ఆనందంగా ఉందన్నారు. చంద్రబాబునాయుడు లాగా వారినీవీరిని కాపీకొట్టి రూపొందించింది కాదన్నారు. చంద్రబాబు కాంగ్రెస్ నుంచి గ్యాస్, ఉచిత బస్సు, వైఎస్సార్ సీపీ నుంచి అమ్మఒడి కాపీ కొట్టారని ఆరోపించారు. చంద్రబాబుది కాపీ పేస్టు మేనిఫెస్టో అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందీప్‌రెడ్డి, వయ్యాల కృష్ణారెడ్డి, కరుణాకర్ రెడ్డ, జయగోపాల్, మహేష్ ఆచారి, మున్నా రాయల్, సుధాకర్‌రెడ్డి, వేణురెడ్డి, బుజ్జిరెడ్డి, కందాటి ఈశ్వర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, లక్ష్మీపతిరెడ్డి, శ్రీరాములుగౌడ్, ఢిల్లీబాబురెడ్డి పాల్గొన్నారు.



ఓటు అభ్యర్థిస్తున్న పవిత్రారెడ్డి

నిమ్మకాయలు కేజీ రూ.120



గూడూరు రూరల్ : ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో నిమ్మదిగుబడి తగ్గింది. నీటి సౌకర్యం ఉన్న కొంతమంది రైతులు తడులు అందించడంతో కొంతమేర పంట దిగుబడి వచ్చింది. ఈ నేపథ్యంలో మార్కెట్‌లో నిమ్మకాయలకు గిరాకీ నెలకొంది. గూడూరు నిమ్మ మార్కెట్టులో శుక్రవారం కేజీ నిమ్మకాయలు రూ.120 వరకు ధర పలికాయి. 50 కేజీలు ఉన్న టిక్కి(బస్తా) రూ.6 వేలు పలికింది. పండ్లు టిక్కీ(బస్తా) రూ.4 వేలు పలికాయి. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. గత నెలలో ఉత్తారిదిన హోలీ పండుగ నుంచి అతి తక్కువ ధర పలుకుతున్న నిమ్మ కాయలు గత నాలుగు రోజులుగా కొంత మేర ధరలు పుంజుకుంటున్నాయి. మే నెల వచ్చే సరికి టిక్కి రూ.10 వేల వరకు పలకవచ్చని రైతులు అంటున్నారు.